# నిజాని జాలు

## ఎస్. మురళీధర్

వెన్నెట్లో డాబాపైన శాస్త్రి, అవధాని, శంకరంలు కులాసాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. కాస్త దూరంలో పిట్టగోడను ఆనుకొని సారధి దీర్ఘంగా ఆలోచిస్తూ నిలబడ్డాడు. వెన్నెలబరువును మోస్తున్న వాతావరణం మత్తుగా ఆహ్లాదకరంగా వున్నది. డిసెంబర్ నెల చలి. మంచు పొగ ఇళ్ళచుట్టూ ఆక్రమించు కొంటున్నది. సమీపంలో ఉన్న సినిమా హాలునుంచి నాయికా నాయకుల ప్రేమగీతం అస్పష్టంగా వినవస్తున్నది. ఓ ప్రక్క సుమిత్రా, పద్మ, లత కూర్చుని సంక్రాంతి పండగ ప్రోగ్రాం తయారు చేస్తున్నారు.

బాహ్య జగత్తునే మర్చిపోయిన సారధిని చూస్తూ శాస్త్రి చెప్తున్న వాడల్లా ఆగి 'వాడు మనస్సు మార్చు కొంటున్నాడులా ఉన్నది.' అన్నాడు.

'నీ మొహం అదేం లేదు. కోర్టులో విడాకుల పత్రం సమర్పించాలని నిశ్చయించు కొంటున్నాడులా ఉంది.' అవధాని గొంతు తగ్గించి మెల్లిగా అన్నాడు. అక్కడున్న పన్నెండు కళ్లూ సారధినే గమనించు తున్నాయని అతనికి తెలియదు. ఆడవాళ్ళు మధ్య మధ్య తలలెత్తి ఓరకంట సారధి చర్యలను వీక్షిస్తూ గుసగుసలాడుతున్నారు.

అవ్యక్తమైన ఆవేదన సారధిని నిలువునా దహించి వేస్తున్నది.

'ఇదిగోనండీ, సంక్రాంతి పండగ ప్రోగ్రాం' అంది సుమిత్ర. శాస్త్రి భుజాలెగరేస్తూ 'మా కొంపలార్పడానికి ఏదో తెచ్చారు' అన్నాడు. అతని భార్య పద్మ మూతివిరిచింది. 'మిమ్మల్ని కానీ ఖర్చుపెట్టమని కోరం. మీ కో-అపరేషన్ కావాలి' అంది.

'అంతే గరిటెలు పుచ్చుకొని

అదిలాబాదుజిల్లా, కళ్యాణఖనిలో "అభ్యుదయ సాహితీ సమితి" వారు ఈ మధ్య నిర్వహించిన కథల పోటీలో ఈ కథ మొదటి బహుమతి (రూ. 100) పొందింది.

వంట రంగంలోకి దిగాలా?' శంకరం వ్యంగ్యంగా అన్నాడు.

'గరిటెలు కాదు గంగాళాలు పుచ్చుకోవాలి' లలిత అంది.

'అనవసరంగా మాట లెందుకూ? ఆ ప్రోగ్రాం ఏమిటో చదవండి.' శాస్త్రి విసుగ్గా అన్నాడు.

సుమిత్ర వివరంగా చెప్పింది. 'ఉమ్మడిగా ఒక ఇంట్లో వంటచేసు కోవటము, పన్నెండు గంటలకు భోజనం, సాయంత్రం నాలుగు గంటలకు బీచి, తరువాత సినిమా.'

'పండగపూట సినిమానా? డబ్బు లయిపోయి మే మేడుస్తుంటే' అవ ధాని చిరాకు పడ్డాడు.

'కాని ఖర్చక్కర్లేదన్నారుగా' నిగ్గదీసి అడిగాడు శాస్త్రి.

'మీ రేం ఖర్చుపెట్టవద్దు. అయితే చిన్న షరతు.'

'ఊఁ! చెప్పండి ఆ షర తేమిటో. అప్పుకోసం వెళ్ళాలా? ఊళ్ళు దోచుక రావాలా?' అని అడిగాడు శంకరం.

'పూర్తిగా వినకుండా ఏం రాద్ధాంతం చేస్తారండి.'

'సినిమాకు అయ్యే డబ్బు మా హెూం సేవింగ్ బ్యాంకులోంచి తీసి ఇస్తాం. ఫస్టుకి మీ రంతా అర్ధ రూపాయి వడ్డీతో తిరిగి ఇచ్చే య్యాలి.'

'అప్పుడే అనుకున్నాను స్మీ. వీళ్ళ మంత్రాంగం పీకలమీదకు తెస్తుందని.' శాస్త్రి దిగాలుగా అన్నాడు.

'సినిమా మానేసి పేకాట వేసు కుందాం' అన్నాడు శంకరం. తన ఆలోచనెలా ఉందని గర్వంగా చూచాడు. ఆడవాళ్ళు మాత్రం ససేమిరా వీల్లేదన్నారు.

'ఈ ప్రోగ్రాంలో ఏ ఒక్కటి మార్చటం జరగదు' ఖచ్చితంగా చెప్పివేసింది సుమిత్ర.

ఇంకేం అంటాం. మా తలలు వంచి ఒప్పిస్తూంటే. క్రిందకు దిగ బడి మా తిండి తిప్పలు చూడండి.'

'థాంక్స్' అంటూ ఆడవాళ్ళు వెళ్ళిపోయారు.

విచారంగా ముఖం పెట్టి శంకరం అన్నాడు. 'ఈ పండుగకు జానకి లేకపోవడం, ఏమిటో వెలితిగా ఉంది.'

'ఈ చదువుకున్న ఆడాళ్ళు అంతే నోయ్. సారథిని మొదట్నుంచి ఎరుగుదుము. మనస్సు వెన్న లాంటిది. భర్తకు హక్కు లేదా ఆ మాత్రం. జానకి అలిగి వెళ్ళిపోవ డమే. ఛ. ఛ' అన్నాడు శాస్త్రి.

'అసలు సారథి తప్పుందోయ్. వెధవ వందరూపాయలనోటు కోసరం భార్యమీద చెయ్యి చేసు కోవాలా?'

'మెల్లగా అన్రోయ్ వాడు విన్నాడా తారాజువ్వలా మీదపడ తాడు.' అన్నాడు అవధాని కాషన్ ఇస్తూ.

భోజనాలకు పిలుపులు వచ్చాయి. ఆ ముగ్గురూ క్రిందకు దిగి వెళ్ళిపోయారు. మంచులా కురుస్తున్న వెన్నెలతో, ఆలోచనల్తో రగుల్తున్న మనస్సుతో సారధి మిగిలాడు.

నాల్గు రోజుల క్రితం ఆ దంపతుల్లో మాటపట్టింపులు వచ్చి, అలిగి ఆమె పుట్టింటికి వెళ్ళిపోయేదాకా వచ్చింది.

వాళ్ళంతా ఒక్క కాలేజిలో చదువుకున్నారు. మగవాళ్ళు ఒక్క ఆఫీసులోనే పని చేయటం, ఒకింటి వాటాలోనే ఆ నల్గురూ సంసారాలు చేయటం వల్ల వాళ్ళ స్నేహం పకడ్బందీగానే ఉండింది. నాల్గు రోజుల క్రితం జరిగిన గొడవ వల్ల - వాళ్ళలో వాళ్ళు కుడితిలో పడ్డ ఎలుకల్లా గిజగిజ లాడ్తున్నారు. సారధిని కదపడానికి వాళ్ళకు ధైర్యం లేదు. ఎవరికివారు తప్పుకొని తిరుగుతున్నారు.


నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ చర్చి గంటలు పది వినిపించాయి. మొదటి ఆట వదిలిపెట్టారు. రోడ్లన్నీ రిక్షా గంటలతో, కారు హారన్ల చప్పుళ్ళతో, విమర్శలు నవ్వులతో శుక్రవారం సంతలా తయారయింది.

భార్య మీద ఆలోచనలతో సారధి మెదడు వేడెక్కి పోయింది. భుజంపైన ఎవరిదో చెయ్యి పడింది. ఉలిక్కిపడి, వెనక్కి తిరిగి చూచాడు.

"ఆకలి గుర్తుకు రావటంలేదా ?" మృదువుగా అడిగింది సుమిత్ర. సారధి స్తబ్ధుగా నిల్చున్నాడు.

"ఇలా మంచులో ఎంతసేపని నిల్చుంటావ్. ఆరోగ్యం పాడవుతుంది." అంది.

"అనవసరంగా మనస్సు పాడు



చేసుకోకు. త్వరలో జానకి వస్తుం దిలే' అంది మళ్ళీ.

'దాన్ని గురించి ఎవరూ ఆలో చించడంలేదు.' అన్నాడు విసురుగా సారథి. ఆ మాటన్నప్పుడు అతని కంఠం అపస్వరం పలికింది.

సుమిత్ర చిన్నగా నవ్వి 'వొట్టి అబద్ధాలు, పద భోజనానికి' అంది.

'నిజమే చెప్తున్నాను. నా హృదయం నుంచే దాని రూపాన్నే తొలగించుకున్నాను. ఇంకా ఆలో చించట మెందుకూ? రేపే విడా కుల పత్రం దాఖలా చేస్తాను' అన్నాడు.

ఒక్కక్షణం విస్తుపోయింది సుమిత్ర. 'సారథీ నువ్వు మారి పోయావ్. గాఢంగా ప్రేమించి ఇంత త్వరగా జానకిని ఎట్లా మర్చి పోగల్గుతున్నా నంటావ్. నీ హృద యాన్ని అడిగి చూడు. నీ మనస్సు బాగులేదు' సుమిత్ర అతని చెయ్యి పుచ్చుకొని 'ఆలస్యం చేయకు, అన్నం చల్లారి పోతుంది' అంది.

'అక్కర్లేదు. హోటల్‌కు వెళ్ళ గల్ను.'

'సరే నీ ఇష్టం. మరొక మనిషి పస్తుండటం నీ కిష్టమయితే అలాగే చెయ్.'

కళవళ పడిపోతూ 'నా కోసం పస్తుండటం దేనికి వస్తున్నాను పద' అన్నాడు సారథి.

సుమిత్ర ముఖంలో ఆనంద రేఖలు మొలిచాయి. 'చేనంతే ఇంత అభిమానంఎందుకు సుమిత్రా' జాలిగా అడిగాడు సారథి.

'అభిమానమే కాదు సారథీ. అనిర్వచనీయమైన ప్రేమకూడా ఉన్నది. చదువుకుంటున్న రోజుల్లో నిన్ను గురించి ఆలోచించని రోజంటూ లేదు. ఎందుకులే అదంతా.'

చలించిపోయాడు సారథి. మని షికి మనిషికి బంధాలు పెనవేసుక పోయి, అర్థం లేకుండా కాలం పరి గెత్తుతున్నది. ఆరాటపడ్డ మనస్సును సుమిత్ర మాటలు సేదదీర్చినాయి. పాదరసంలా జారుతున్న వెన్నెట్లో సుమిత్రను చూసి వుద్రేక పడ్డాడు. తలను వంచి పెదిమల్ని చుంబిం చాడు. చెంప చెళ్ళుమంది. సారథి బిత్తరపోయి చూచాడు. కళ్ళలోంచి నిప్పులు దూకుతున్నాయి. 'ఏమిటి నీ ఉద్దేశ్యం. ప్రేమించాననే సరి కల్లా నీ దృష్టిలో లోకువై పోయాను.' సుమిత్ర కోపంగా అంది.

సారథి సిగ్గుపడ్డాడు. 'క్షమించు సుమిత్రా.'

మాట్లాడకుండా సుమిత్ర ముందుకు దారితీసింది.

నిశ్శబ్దంగా భోజనాలు చేశారు. జాలిగా చూసిందతనివైపు. పావం బెదిరిపోయాడు. ఫాల భాగంమీద నిల్చిన చెమటబిందువుల్ని మృదు వుగా తుడిచివేయాలనుకుంది. మనస్సు సంతృప్తిగా ఉంది. అతనికి

భోజనం పెట్టటం వల్లనా? ఇన్నాళ్లు ఆ రకమైన ఉత్తేజం కల్గలేదు. సుమిత్ర ఏమిటో ఆలోచించ సాగింది.


పదకొండు గంటలు కొట్టింది గడియారం. సుమిత్ర పక్క వేసింది. సారథి పక్క మీద వరిగాడు. 'ఇంకేం ఆలోచించకు. జానకిని రమ్మంటూ ఉత్తరం రాయి' అని వెళ్ళిపోయింది.

ఆశ్చర్యంగా ఉందతనికంతా. సుమిత్రను అర్థం చేసుకోలేదు తను. జానకి తనను ప్రేమించు తున్నాదా? ఏమో? ప్రేమించుతునే ఉండాలి. అనుభవించిన తపన ఆర్ద్రంగా అనునయించుకోవటం. ఇదంతా ఎలా మర్చిపోగలడు.

పెళ్ళయిన ఈ రెండు సంవత్సరాలు ఎంత హాయిగా గడిచిపోయినాయి. ఆ వంద రూపాయల నోటుతో చల్లగా సాగుతున్న సంసారంలో విషబిందువు చిలికింది. జానకి వెళ్ళిపోయింది. నిర్లక్ష్యంగా, కనీసం వెళ్ళిపోతున్న సమయంలో కూడ తనను చూడకుండా వెళ్ళిపోయింది. ఇందులో తన పొరబాటేం లేదు.

అసలిన్ని గొడవలకు మూల కారణం ఆ వంద రూపాయలనోటు. అది మాయమవటంతో వచ్చింది. అలసిపోయి ఆ రోజు అఫీసునుండి వచ్చాడు. చెల్లెలు అర్జంటుగా వంద రూపాయలు పంపమని టెలిగ్రాం పంపితే చేబదులు తెచ్చాడు. ఆ రాత్రి సినిమాకు వెళ్ళాలంది జానకి. డబ్బు లేదన్నాడు.

మర్నాడు ఉదయం పొరపాటున నోటు టేబిలుమీదవుంచి స్నానానికి వెళ్ళాడు. తిరిగొచ్చిచూస్తే కన



వశ్శేతు. దానికోసం ఇల్లంతా గాలించాడు. కాని ఆ నోటు పోనే పోయింది. జానకిపైన అనుమానమొచ్చినా నోటు తియ్యవల్సిన అవసరమేముంటుందనుకున్నాడు.

ఆపీసుకు ఆలస్యంగా వెళ్ళి ఆఫీసర్ చేత నాల్గు చీవాట్లుపడి అర్జెంట్ కాగితాలు కట్ట కట్టి ముందు వేసుకొని కూర్చున్నాడు. మొత్తం కాగితాలు డిస్పోజ్ చేసేసరికి రాత్రి ఏడయింది. నీరసంగా ఓ పక్క ఆకలి దహించి వేస్తూంటే ఇంటికి చేరుకున్నాడు. అందరూ సినిమాకు వెళ్ళారు. తాళంకప్ప తలుపుకు వేళ్ళాడుతూ తనను వెక్కిరించింది. సారథికి పట్టరాని ఆగ్రహం కలిగింది భార్యపైన. ఆ వందరూపాయలు ఆమే తీసివుంటుందని నిశ్చయానికొచ్చాడు.

సినిమానుంచి రాగానే పరామర్శించడానికి వచ్చింది. సిగ్గులేకపోతేసరి. మనస్సులో ఉన్న కోపాన్నంతా కక్కాడు. ఎదురుతిరిగి సమాధానాలు చెప్పింది. చేయిచేసుకొన్నాడు. ఆ రాత్రికి రాత్రి పుట్టింటికి వెళ్ళిపోయింది.

తొందర పడ్డాను అనుకున్నాడు సారథి. నిజంగా ఆ వంద రూపాయల నోటు తియ్యలేదేమో. తప్పకుండా ఉత్తరం రాసేయాలి, అనుకున్నాడు.

రాత్రి చాలా భాగం ఆలోచనలతో గడిచిపోయింది. ఉదయం ఎనిమిది గంటలకు మెలకువ వచ్చింది. ఇంట్లో ఎవరివో కంఠస్వరాలు విన్పించాయి. అనుమానంగా వెతికాయి అతని కళ్ళు గదంతా, పెట్టెలు, హోల్డాలు కన్పించాయి. బహుశా జానకివచ్చి ఉంటుంది. మనస్సు తేలికపడ్డట్లయింది. కిటికీలోంచి చల్లటిగాలి వీస్తున్నది. మంచు పొగ మెల్లమెల్లగా కరిగిపోతున్నది.

టీపాయిమీద ఉన్న ఉత్తరాన్ని చదివాడు.

జానకీ,

చాలా తొందరపడ్డావు సుమా. నీ తప్పేమీ లేకపోవచ్చు. అన్ని వేళలా పరిస్థితులు మనకూ అందుబాటులో ఉండవు. సారథి వినుగు వల్ల, ఏదో అన్నాడని వెళ్ళిపోయావు గాని, నిజం తెలుసుకొనటానికి ప్రయత్నించలేదు. సహనంతో సారథిని సముదాయించి ఉంటే ఇంతదాకా రాకపోవును.

ఆ వంద రూపాయలనోటు శాస్త్రి, శంకరం, అవధాని కల్సి దొంగిలించారు. ఆశ్చర్యపడకు. సంవత్సరంనుంచీ వాళ్ళలో వస్తున్న మార్పులు నేను గమనించక పోలేదు. ఇన్ని గొడవలకు కారణం నువ్వే.

అవును. నువ్వే. మనమంతా కాలేజీ చదువుకుంటున్న రోజుల్లో ఆ నలుగురూ నిన్ను ప్రేమించారు. అప్పట్లో నీకు వచ్చిన ప్రేమలేఖలు శాస్త్రి, శంకరం, అవధాన్లు కలిసి రాసినవే. వాళ్ళను కాదని నువ్వు సారథిని పెళ్ళిజేసుకున్నావు.

చదువులు పూర్తయి సంసారాలతో వక్క ఇంట్లో కలుసుకోగల్గాం. వాళ్ళ హృదయాల్లో మరుగుపడిన ఈర్ష్యాసూయలు తిరిగి తలలెత్తాయి. మీ సంసారం పొరపొచ్చాల్లేకుండా సాగుతుండడం వాళ్ళకు సుతరామూ ఇష్టంలేదు. కలతలు లేపడానికి కారణాలు వెతికారు. ఎదురు చూసిన సమయం చిక్కింది. కళ్ళబడ్డ వంద రూపాయల నోటును గవుదివ్పుగా దాచేశారు. అనాడు అనుకోకుండా సినిమా ప్రోగ్రాం వేసి తీసుకెళ్ళారు.

ఆ విషయాలేం తెలియక పోవడంతో మీరు గొడవపడ్డారు. స్త్రీ హృదయాన్ని అర్థం చేసుకోవడం కష్టం అంటారుగాని మగవాడి మనస్తత్వం ఏమిటో ఎవ్వరూ గ్రహింపలేరు.

ఈ సంగతులన్నీ అప్పుడే చెప్పవల్సింది నేను. నువ్వు వినకుండా వెళ్ళిపోవడంతో ఇలా ఉత్తరం రాస్తున్నాను. సారథి బాధపడుతున్నాడు. త్వరగా వచ్చెయ్.

సెలవు-

నీ

సుమిత్ర.

ఉత్తరం పూర్తిజేసి బల్లమీదపడేశాడు. జానకి గదిలోకి అడుగుపెట్టింది. "తెల్లారేదా దొరగారికి" అంది చిలిపిగా. చిన్నగా నవ్వాడు. విచ్చిన కలవరేకులా తళతళ్ళాడుతున్నది. తలంటి పోసుకొని జడ వదులుగా వేసుకొంది. ముంగురులు నిగనిగలాడుతూ ముఖంమీద పారాడుతున్నాయి. "ఇలా రా జానకీ" అన్నాడాప్యాయంగా. జానకి నవ్వుతూ సమీపించింది. అతడు మళ్ళీ హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

□□□

